IMMANUEL BIBLE COLLEGE
Christianpet NIDUBROLU

# బలి



# SACRIFICE

రెవ. డేవిడ్ కీని

Rev. David Koenig

# బలి
# Sacrifice

## ప్రపంచమంతటా మరియు కాలమంతటిలో Throughout the World and Throughout Time

మనిషికి ప్రతిచోట ప్రతికాలంలోను ఎప్పుడు ఏదో ఒక సమస్య ఉంటూనే ఉంది. కారణం అతడు దేవునితో సరైనరీతిగా ఉండటంలేదు. దేవునిమీద ఆధారపడక తన సొంత పధకాలద్వారా ప్రయత్నాలద్వారా విజయాన్ని సాధించుటకు వెదకుచున్నాడు. ఆ స్వంత ప్రయత్నాలు విజయవంతం కాకపోతే నిజదేవుడు కాని దేవుళ్ళ మీద ఆధారపడుటకు ప్రయత్నించుచున్నాడు. మానవహస్తంతో రూపింపబడిన విగ్రహాలకు చిత్రాలకు చెట్లకుపూజలు చేస్తూ పువ్వులను పండ్లను వాటికి సమర్పిస్తు అవే దేవుళ్ళని నమ్ముచున్నాడు. కొన్నిసార్లు కొన్నివస్తువులను బలిగా తగులబెట్టుచున్నాడు. ఇతర సమయాలలో జంతువులను మరికొన్ని సమయాలలో మనుష్యులనుకూడా బలిగా సమర్పిస్తున్నాడు. మానవుడు చేస్తున్న తప్పులను బట్టి దేవుని కోపం స్పష్టంకాబట్టి దేవుని ప్రసన్నంచేసుకొనుటకు ప్రాముఖ్యతలేని ప్రయత్నాలు చేస్తున్నాడు. తనకు అనుకూలంగా మార్చుకొనుటకు దేవతలకు లంచాలు కూడా ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాడు. మనుష్యులమధ్య జరుగుచున్న ఈ సన్నివేశాలు ఎంత నిరాశాజనకమైనవి.



దేవుడు మానవులయెడల ఎంతోమంచిగా ఉన్నాడు కనుకనే వారి లోపల మనస్సాక్షిని ఉంచాడు. మానవుడు తప్పు చేసినప్పుడు ఈ మనస్సాక్షి నిందిస్తూ ఉంటుంది లేదా సమర్ధిస్తూ సాకులు చెప్తూ ఉంటుంది. ప్రతిఒక్కరి లోపల ఇప్పటికి ఒక చిన్నస్వరం హెచ్చరిక చేస్తుంటుంది. మనస్సాక్షి అనేది మానవ హృదయంపై వ్రాయబడిన ధర్మశాస్త్రమునకు సంబంధించినది.రోమా2:14-15.కానివిచారకరంగా మానవుని పాప శరీర స్వభావం ఈ ధర్మశాస్త్రాన్ని అతిక్రమించుటకు ప్రయత్నిస్తుంటుంది. అందువలన బాహ్యంగా మచ్చ లేనటు వంటి మరియు నాశనంలేనటువంటి జీవితం కావల్సిఉంటుంది. అంగీకారంకాని తుల్యమైనవాటితో మానవుడు స్థిరపడుటకు చేస్తున్న ప్రయత్నాలు ఆపి తనను వెదకాలని దేవుడుకూడా అనేకమైన తీర్పులు మానవునిమీదకు పంపించినాడు. సీనాయి పర్వతం దగ్గర అహరోనుచే తయారు చేయబడిన బంగారు దూడవంటి దేవుళ్ళను తరువాత మానవుడు తయారుచేసి వాటిని ఆరాధించుటకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. తనను సంతృప్తి పరచే మరియు తన కోరిక తీర్చే ఒక దేవుని ఏర్పాటు చేయుటకొరకు మానవుడు ప్రయత్నిస్తూనే ఉన్నాడు కాని దానికి ప్రతిగా దేవుని యొద్దనుండి తీర్పులు పడుతూనే ఉన్నాయి. ప్రతిచోట దేవుడు తనను తాను తన సాక్షుల ద్వారా తెలియపరచుకుంటునే ఉన్నాడు. *అపో.కా 17:26-27 "మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకనినుండి ప్రతిజాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమో యని తన్నువెదకు నిమిత్తము నిర్ణయకాలమును వారినివాసస్థలముయొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు."* మానవుని నిర్మించి వానికి అత్యద్భుతమైన ఈ భూమిని ఇచ్చిన గొప్పదేవునికి ప్రతినిధిగా ఒక కోతి ప్రతిరూపమును పూజించుట సమంజసమా?

*"ఆయన గతకాలములలో సమస్త జనులను తమ తమ మార్గములయందు నడువనిచ్చెను. అయినను ఆయన ఆకాశము నుండి మీకు వర్షమును, ఫలవంతములైన రుతువులను దయ చేయుచు, ఆహారమును అనుగ్రహించుచు, ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు మేలు చేయుటచేత తన్ను గూర్చి సాక్ష్యము*

*లేకుండ చేయలేదని బిగ్గరగా చెప్పిరి." అపో.కా 14 : 16-17.* కాని లుస్త్రలో పౌలును బర్నబాను ప్రజలు *"ఆకాశమును భూమిని సముద్రమును వాటిలో ఉండు సమస్తమును సృజించిన జీవముగల దేవుని"* స్థానంలో ఉంచి పూజచేయుటకు సంకల్పించగా పౌలు పై విధముగా చెప్పినాడు.




దానికన్న కొంచెం అద్భుతమైనదేమంటే, *"దుర్నీతి చేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను, దుర్నీతి మీదను దేవుని కోపము పరలోకము నుండి బయలుపరచబడు చున్నది. ఎందుకనగా దేవునిగూర్చి తెలియ శక్యమైనదేదో అది వారి మధ్య విశదమైయున్నది, దేవుడు అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుకవారు నిరుత్తరులైయున్నారు. మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు, కృతజ్ఞతా స్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదములయందు వ్యర్థులైరి, జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి." రోమా 1:18-21.* వారియొక్క నిరర్ధకమైన ప్రయత్నాలలో మానవ నిర్మితమై దేవుడిని ప్రసన్నంచేసుకోవడానికి జంతువులను దహించడం మరియు పండ్లను అర్పించుకోవడం మొదలగునవి ఉన్నాయి. పరిశుద్ధతలేని తన జీవితంలో తన అంతర్గత వ్యక్తిని సంతృప్తిపరచుకొవడానికి తప్ప ఈ అర్పణలు మరియు బలులు దేవుని ఉగ్రతనుండి ఏమాత్రం తప్పించలేవు. ఇది ఒక స్వల్పకాలిక సంతృప్తి మాత్రమే కాని తర్వాత మరల చేసిన తప్పుల తీర్పు నిమిత్తము మనస్సాక్షి గద్దిస్తుంది దానికొరకు మరల పూజలు చేయడం. ఇది ఇలా కొనసాగుతుంటుంది. ఏలాగు దేవుని ఉగ్రతను మరల్చవచ్చును? ఏలాగు దేవుని సంతృప్తి పరచాలి? దేవుని చేత ఎన్నుకొనబడిన ప్రజల మధ్య కూడా ఇటువంటివి చేస్తున్నారు. జీవముగల మరియు నిజ దేవునికి బదులుగా ఇటువంటి విగ్రహాల అనుకరణకు ప్రజలు ఎక్కువగా మక్కువ చూపుచున్నారు. తమ చుట్టూఉన్న దేశాల విగ్రహారాధనప్రభావముతో అటువంటి విగ్రహాలనే కుప్పలుతెప్పలుగా చేసుకొని కొన్నిసార్లు తమదేశమును పూర్తిగా విగ్రహారధనతో నింపివేశారు. 2దిన 33:6లో ప్రకారము రాజైన మనష్షే తన స్వంతకుమారులనే బెన్ హిన్నోము లోయలో అన్యదేవతకు బలిగా అగ్నిగుండమును దాటించాడు. దేవునియొక్క ఉగ్రతను శాంతింపజే యాలని వారికి తెలుసును కాని వారు దానికి తమ సొంతమార్గాలను ఎంచుకొనినందువలన తమమీదకు దేవుని ఉగ్రతను ఇంకా ఎక్కువగా తెచ్చుకున్నారు.

## మోషే ధర్మశాస్త్ర ముందుకాలంలో: Predating the Law of Moses



మోషే ధర్మశాస్త్రం అమలుకు ముందుకాలంలో దేవునికి ఈ బలులు మరియు అర్పణలు సమర్పించే పద్ధతి బాగా వాడుకలో ఉన్నది. ఈ బలులు అనేవి దేవుని ఉగ్రతను తప్పించుట కొరకు క్రీస్తు తన్ను తాను బలిగా సమర్పించుకో బోతున్న విషయమునకు సాదృశ్యంగాఉన్నవని తనప్రజలకు తెలియజెప్పుటకు దేవుడు అనేక రీతులుగా ప్రయత్నించాడు. తమకోసం దేవుడు సమస్తమును జరిగించాడు అనుదానికి జ్ఞాపకార్ధముగా విశ్వాసులు ఆయనసజీవుడైన దేవుడని ఆయనకు ఆరాధనలో బలులు మరియు ఆర్పణలు అర్పించారు. అయితే అవిశ్వాసులు తమ వివిధ అవసరాల కోసరం దేవుని ఉగ్రత నుండి తప్పించుకొనుటకును ఆయనను ప్రసన్నం చేసుకొని తమకు మంచి చేయుటకు ఆయనకు లంచం ఇచ్చే విధానంగా దీనిని మార్చివేసారు. ఈ క్రింద ఇవ్వబడిన ఉదాహరణలను మనంపరిశీలిస్తుండగా ఆదికాండములో మనకు తెలియబడని అనేక విషయములు ఉన్నట్లు మనం జ్ఞాపకముంచుకోవాలి. ఆదికాండములో సృష్టి మొదలుకొని యోసేపువరకు దీర్ఘకాలంగా జరిగిన అనేక విషయాలలో దేవుడు తనకునచ్చిన విషయాలను మాత్రమే మోషేద్వారా వ్రాతపూర్వకంగా వ్రాయించుటకు

నిశ్చయించాడు. ఉదాహరణకు ప్రారంభంలో బలులు మరియు అర్పణలకొరకు దేవుడుఇచ్చిన ఆదేశం నమోదు కాలేదు. కాని దేవుని ప్రజలు కేవలం దానిని ఆచరించారు.





**కయీను మరియు హేబేలు** - *ఆది కాండము 4:3-5 "కొంత కాలమైన తరువాత కయీను పొలము పంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను. హేబెలు కూడా తన మందలో తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్వినవాటిని కొన్ని తెచ్చెను. యెహోవా హేబెలును అతనియర్పణను లక్ష్యపెట్టెను, కయీనును అతనియర్పణను ఆయనలక్ష్యపెట్టలేదు."* దేవునిఆరాధించుటలో ఒకడు తన హృదయాన్ని ఉంచక కేవలం బహిరంగ శరీర కదలికలతో అతడు ఆ అర్పణను అర్పించడం అనేది అర్ధరహితమవుతుంది. కయీను హేబెలు తమతమ అర్పణలను తెచ్చినప్పుడు హేబెలు తొలిచూలువాటిని తెచ్చుటలో అతడు ప్రభువుకు తన హృదయంలో తొలిస్థానం ఇచ్చాడు.



**నోవహు** - *ఆదికాండము 8:20-21 "అప్పుడు నోవహు యెహోవాకు బలిపీఠముకట్టి, పవిత్రపశువులన్నిటిలోను పవిత్రపక్షులన్నిటిలోను కొన్ని తీసికొని ఆ పీఠముమీద దహనబలిని అర్పించెను. అప్పుడు యెహోవా ఆఇంపైన సువాసన నాఘ్రాణించి ఇకమీదట నరులను బట్టి భూమిని మరల శపించను. ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది.."* దేవునినుండి ఏదో పొందు కొనుటకు నోవహు బలిని అర్పించలేదుగాని జలప్రళయం నుండి సురక్షితంగా విడుదల కలిగించినందుకు దేవునికి కృతజ్ఞతగా బలి అర్పించాడు. ఏడు జతల పవిత్ర పశువులను మరియు ఏడు జతల పవిత్ర పక్షులను ఓడలోనికి తీసుకొనుటకు గల కారణం, జలప్రళయం ముగిసిన తరువాత దేవునికి బలి ఆరాధన జరిగించుటకొరకే.



**అబ్రహాము** - *అదికాండము 22:1-2 "ఆ సంగతులు జరిగిన తరువాత దేవుడు అబ్రహామును పరిశోధించెను. ఎట్లనగా ఆయన అబ్రహామా, అనిపిలువగా అతడు చిత్తము ప్రభువా అనెను. అప్పుడాయన నీకుఒక్కడైయున్న నీకుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసికొని మోరీయా దేశమునకు వెళ్ళి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదాని మీద దహనబలిగా అతని నర్పించమని చెప్పెను."* దేవుడు ఆదేశించినట్లుగా చేయుటకు అబ్రహాము వెళ్ళినాడు. దేవుని ప్రజలమధ్య నరబలిని చేయఉద్దేశ్యము కాదుగాని, తాను చేస్తున్న దానిని దేవుని మీద పరిపూర్ణ విశ్వాసంతో చేస్తున్నట్లు నిరూపించుట కొరకే అతడు వెళ్ళాడు. తదుపరి కాలంలో మోషే ధర్మశాస్త్రంలో చెప్పబడిన దహనబలిని గురించి ఇక్కడ మనం చూస్తున్నాము. మనముదేవునికి మనయొక్క అత్యున్నమైనవి, ప్రియమైనవి అనేకవిధాలుగా ఇవ్వవలసియున్నది.



**యాకోబు** - *ఆదికాండము 31:54 "..యాకోబు ఆ కొండమీద బలి యర్పించి భోజనము చేయుటకు తన బంధువులను పిలువగా వారు భోజనముచేసి కొండమీద ఆ రాత్రి వెళ్ళబుచ్చిరి."* యాకోబు మరియు లాబానులు దేవునికి జరిగించిన బలి ఆరాధన వారిద్దరి మధ్య కుదిరిన ఒప్పందాన్ని స్థిరపరచి ముద్రించింది.

*ఆదికాండము 46:1 "అప్పుడు ఇశ్రాయేలు తనకు కలిగినదంతయు తీసికొని ప్రయాణమై బెయేర్షెబాకు వచ్చి తన తండ్రియైన ఇస్సాకు దేవునికి బలులనర్పించెను."* దేవుడు తనకు ఇప్పటివరకు ఇచ్చిన విజయాల నిమిత్తము మరియు భవిష్యత్తులో ఆయన ఇవ్వనున్న విజయాలను అడుగుటకోసం యాకోబు ఇక్కడదేవునికి బలి ఆరాధన జరిగించాడు కారణం జరిగినకాలంలో దేవుడు ఎలా ఉన్నాడో అలాగే జరగబోయే కాలంలోకూడా ఉండు దేవుడై యున్నాడు.

## మోషే ధర్మశాస్త్రం: The Law of Moses



మోషే ద్వారా దేవుడు తన ప్రజలకిచ్చిన ఆదేశాలను మనం పరిశీలించి నట్లయిన రక్తబలి యొక్క ఆవశ్యకతను దేవుడు బలపర్చాడు కారణం ఆ రక్తబలి నిష్కళంకమైన గొర్రెపిల్లకు సాదృశ్యమైన క్రీస్తు రక్త బలిని చూపుచున్నది. *హెబ్రీ 10 : 1-10 "ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయ గలదియేగాని ఆవస్తువుల నిజస్వరూపము గలదికాదు గనుక ఆ యాజకులు ఏటేటఎడతెగకుండ అర్పించు ఒక్కటేవిధమైనబలులు వాటిని తెచ్చువారికి ఎన్నడును సంపూర్ణసిద్ధి కలుగజేయనేరవు..... ఏలయనగా ఎడ్ల యొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట ఆసాధ్యము......... యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుటచేత ఆ చిత్తమునుబట్టి మనము పరిశుద్ధపరచ బడియున్నాము."* అయితే కేవలం బలి అర్పించు విధానంలో బహిరంగ ఆచారాలు మరియు లోకరీతి బలి పద్ధతులు అనుసరించుట సరిపోతుందని ఇశ్రాయేలీయులలో కొందరు మూర్ఖమైనవారు భావించారు. మోషే ధర్మశాస్త్రం యొక్క బలి సంకేతాలను వారు తప్పుగా అర్ధం చేసుకొని అందులోని లోతైన మరియు గౌరవపూర్వకమైన ఆత్మీయార్ధాన్ని విస్మరించడమనేది ఎంతవిచారకరము మరియు ఎంత మూర్ఖత్వము. రక్తబలి అనగా ఈ క్రింది విధంగా ఉంటుంది.

- దహనబలిలో జంతువు మొత్తంగా దహించబడాలి.
- అపరాధ పరిహారార్ధ బలిలో యాజకుని భాగాన్ని వదిలి దేవుని భాగమంతా దహించబడాలి.
- సమాధానర్ధాబలిలో కూడా దేవుని భాగం దహించబడాలి.

లేవియకాండాన్ని మనంపరిశీలించగా ఈక్రింది విషయాలు మనం గమనించ గలం:




ఆధ్యాయం 1 లో దహన బలి పశువు నిర్దోషమైన మగ పశువుగా ఉండాలి మరియు దహనబలిపశువు ప్రజలయొక్క తాహత్తుకు తగినట్లుగా ఉండాలి. ఈ బలియాగం సాధారణ పాపానికి ప్రాయిశ్చితార్ధమైనదిగాను మరియు అంకితమైనదిగాను చూపుచున్నది.




ఆధ్యాయం 2లోని బలిలో ఒక భాగం దేవునికి నివాళిగా పూర్తిగా దహించ బడాలి మరియు ఒక భాగం యాజకునికి భోజన భాగంగా ఉంటుంది. అది పొంగని అప్పడముగాని ధాన్యములు గాని ఉండాలి. ఇది ప్రధమ ఫలాల నిమిత్తము దేవునికి సాధారణ కృతజ్ఞతగా ఉంటుంది.



అధ్యాయం 3 మరియు 22:18-30లో సమాధాన బలి అర్పణ అందిస్తున్న కృతజ్ఞత ఆర్పణలు, మ్రొక్కుబడి అర్పణలు మరియు స్వేఛ్చార్పణలు

మొదలైనవి కలవు. ఇక్కడ క్రొవ్వుభాగం కనబడుచున్నది. ఈ క్రొవ్వుభాగం యాజకునికి మరియు బలి అర్పించు వారికి మధ్య సహవాసాన్ని తెలియ జేయునది. సమాధానబలిలో అర్పించువారి తాహత్తుకు తగ్గట్లుగా బలిపశువు నిర్దోషమైన మగదిగాను లేదా ఆడదిగాను ఉండాలి. స్వేచ్ఛకోసం స్వల్పలోపం కూడా ఉండకూడదు. ఇదిసాధారణంగా కృతజ్ఞత అర్పణగా ఉంటుంది. లేదా అనుకోకుండా వచ్చిన ఆశీర్వాదం కొరకు కాని లేదా ఆపద నుండి విడిపించ బడుటను బట్టి మ్రొక్కుబడి బలిగా కూడా ఉండవచ్చు. ఇది దేవుడు చేసిన దానికికృతజ్ఞతగా అర్పించేదేగాని దేవునిదగ్గరనుండి పొందుకొనుటకు అర్పించుబలికాదు.




అధ్యాయం 4లో పాప పరిహార్ధాబలిని చూడగలం. ఇందులో క్రొవ్వుభాగాన్ని యాజకుడు తినవలసియున్నది. సమాజ యాజకుడైతే బలిగా ఇచ్చు పశువు కోడె అయిఉండాలి. రాజైతే బలిపశువు మగమేకగా ఉండాలి, లేదా సాధారణ వ్యక్తులకు ఆడమేక బలిపశువుగా ఉండాలి. ఈ పాపపరిహారార్ధబలి యొక్క ముఖ్య ఉద్దేశ్యము శుద్ధికరణ చేయడం.




అధ్యాయం 5-6:7లో అపరార్ధ పరిహారార్ధబలిని మనం చూడగలం. ఇందులో కూడా క్రొవ్వుభాగం యాజకుడు భుజింపవలసియున్నది. ఇందులో నిర్దోషమైన పొట్టేలు బలిపశువుగా ఉంటుంది. ఏదైనా ఒక లక్ష్యాన్ని తప్పినప్పుడుగాని ఏదైనా ఒక అపరాధం చేసినప్పుడుగాని ఈ అపరార్ధ పరిహారార్ధ బలిని అర్పించాలి.




బలిగురించి పైన ఇవ్వబడిన ఈ వివరణఅంతటిలో కూడా మనం లెక్కలోనికితీసుకోవలసినది యేమంటే దేవుడు కోరుకునేది బలి అర్పించే విధానం కాదని మనం గుర్తించాలి. బలి విధానమే ముఖ్యమనే వేషధారికి ఈ క్రింది విధంగా హెచ్చరిక ఇవ్వబడినది. *1 సమూ 15:22 "బలి అర్పించుటకంటే ఆజ్ఞ గైకొనుట శ్రేష్టము.."* ఈబలులు అర్పణలు నిరంతరం దేవుని ప్రజలమధ్య చేయవలసియున్నది కారణం అవి అన్ని కూడా క్రీస్తు అత్యున్నతమైన బలిని చూపిస్తు ఉన్నవి. హెబ్రీ *9:26 'పాపనివారణ చేయుటకై ఆయన తన్ను తాను ఒక్కసారే బలిగా సమర్పించుకొనెను."* హెబ్రి *7 : 27 "...తన్ను తాను అర్పించుకొన్నప్పుడు ఒక్కసారే ఈ పనిచేసి ముగించెను."* రక్తము మరియు మరణము, నిర్దోషముగా ఉండుట ఇవన్ని కూడా మెస్సియాను చూపుచున్నవి. దేవుని సంతోషపరచుటకు మరియు ఆయనను ఒప్పించుటకు కావలసిన బలి మరియు ఇంపైన సువాసన ఆయనే.




లేవియకాండము 16వ అధ్యాయములో రెండింతల (యెషయా 40:2) క్షమాపణ వాగ్దానమునకు కారణమైన ప్రాయిశ్చిత్తార్ధ పర్వ దినము గురించి వ్రాయబడింది. *"అహరోను తనకొరకు పాప పరిహార్ధబలిగా ఒక కోడెను అర్పించి తన నిమిత్తము తన ఇంటివారి నిమిత్తమును ప్రాయిశ్చిత్తము చేసి ఆ రెండు మేక పిల్లలను తీసికొని వచ్చి, ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారము నొద్ద యెహోవా సన్నిధిని వాటిని ఉంచవలెను. అప్పుడు అహరోను యెహోవా పేరట ఒక చీటిని, విడిచిపెట్టే మేక అజాజేలు పేరట*



*ఒక చీటిని ఆరెండు మేకల మీద రెండు చీట్లను వేయవలెను. ఏమేక మీద యెహోవా పేరట చీటి పడునో, ఆమేకను అహరోను తీసికొని వచ్చి పాపపరిహారార్థబలిగా అర్పించవలెను. ఏమేక మీద విడిచిపెట్టుట అనే చీటి పడునో, దానివలన ప్రాయిశ్చిత్తము కలుగునట్లు, దానిని అనగా అజాజేలును ఆరణ్యములో విడిచిపెట్టుటకై యెహోవా సన్నిధిని దానిని ప్రాణముతోనే ఉంచవలెను. లేవి కా 16:7-10.* సంవత్సరానికి ఒక్కసారి వచ్చు ప్రాయిశ్చిత్తార్ధదినము అందరికి ఒకేసారి అను సిలువను చూపుచున్నది. సంవత్సరములో ఒకేరోజు అందరి పాపములు ఒకేసారి కప్పబడియున్నవి అనగా తీసివేయబడినవి లేదా ఎన్నటికి కనబడకుండా పంపివేయబడినవి. పాపము పెచ్చురిల్లు కొలది దానికంటే కృప అత్యధికముగా విస్తరించుచున్నది.




*"మరియు ధర్మశాస్త్ర ప్రకారము సమస్త వస్తువులును రక్తము చేత శుద్ధి చేయబడుననియు, రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును." హెబ్రి 9:22.* పస్కా పండుగ సందర్భంగా వధింపబడే నిష్కళంకమైన గొర్రెపిల్ల బలిలో ఇంకా చాలా అర్ధం దాగియున్నది. *"లోక పాపమును మోసికొని పోవుచున్న దేవుని గొర్రెపిల్ల"* అని అందుకే బాప్తిస్మమిచ్చు యోహాను పలికాడు.


## బలిని మనకొరకు అన్వయించుకొనుట: The Application of Sacrifice for Us

దేవుని నుండి కృపను పొందుకొనుటకు మనము బలులు అర్పించనవసరంలేదు. క్రీస్తు చేసిన పాప పరిహారం ఇప్పటికే మనకు ఉన్నది, అది ఇంకా ప్రవహిస్తూనే ఉన్నది. దేవుని ప్రజలుగా మనం దానికి విలువగట్టుచూ ఎల్లప్పుడు కృతజ్ఞత అను బలిని సమర్పిస్తూ ఉండాలి. దేవునికి ఒప్పుదలను మరియు సంతోషం కలిగించిన క్రీస్తు యొక్క బలియాగం ద్వారా మనమందరం అశీర్వదింపబడినట్లుగా మనంకూడా మన అనుదిన బలులద్వారా దేవునికి ఒప్పుదలను మరియు సంతోషాన్ని కలిగిస్తూ ఉండాలి కారణంఇప్పటికే క్రీస్తు ఆవిధంగా చేసియున్నాడు. ఫిలిప్పీయులు తన పనికి చేస్తున్న సహాయం దేవుని కిష్టమైన బలియాగం లాంటిదని పౌలు ఫిలిప్పీయులకు వ్రాస్తున్నాడు. *"నాకు సమస్తము సమృద్ధిగా కలిగియున్నది. మీరుపంపిన వస్తువులు ఎపఫ్రొదీతువలన పుచ్చుకొని యేమియు తక్కువలేక యున్నాను, అవి మనోహరమైన సువాసనయు, దేవునికి ప్రీతికరమును ఇష్టమును యాగమునై యున్నవి." ఫిలిప్పీ 4:18.* ఫిలిప్పీయులు వారి పట్టణ పరిధులు దాటి పౌలు భక్తుని సేవకు తోడ్పాటును అందిచారు. అదేవిధంగా మనం కూడా కేవలం మన స్థానిక ప్రాంత సేవ కొరకు మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాలకు సేవ విస్తరించులాగు నమన మద్ధతును, తోడ్పాటును అందించాలి. కనుక మనలను మనం త్యాగం చేసుకొని ఇతరులకు సువార్త అందించు కార్యక్రమంలో మనం తోడ్పాటు అందించడమే క్రీస్తు మనకొరకు చేసిన బలియాగం యొక్క ముఖ్య ఉద్ధేశ్యం.


Epaphroditus brings offering to Paul; altar



మనం దేవునికి అర్పించు బలియాగం ఆత్మీయంగా ఉండాలికాని భౌతిక సంభందమైన లేదా లోక సంబంధమైనదిగా ఉండకూడదు. *"యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులను అర్పించుటకు పరిశుద్ధయాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్ళవలే నుండి ఆత్మ సంభంధమైన మందిరముగా కట్టబడుచున్నారు." 1 పేతురు 2:5.* తరచుగా ప్రజలు చాలా లోక సంబంధంగా ఉండి వారి యొక్క భౌతిక వస్తువులను సేవలో భాగంగా ఇచ్చుటకు ఇష్టపడరు. అందరం ఆత్మ సంబంధంగా ముందుకు వచ్చి సేవా విషయాలను ఈ



దృక్కోణంనుండి చూడడం ఎంతో అవసరమై యున్నది. మనం దేవుని కొరకు మరియు మన తోటి సహోదరుల కొరకు పనిచేయవలసి వచ్చినప్పుడు, ఆ సేవలో భాగంగానే ఈలోక సంబంధమైన వస్తువులను, ధనమును వాడుట అనునది అధ్యాత్మిక విషయంగానే పరిగణించాలి.




పైనపేతురు ఉదహరించిన “సజీవరాళ్ళు“ అనుదానితో పౌలుకూడా అమోదిస్తు తాను కూడా రోమా పత్రికలో ఈ విధంగా వ్రాస్తున్నాడు. *“కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీశరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టిసేవ మీకు యుక్తమైనది. రోమా 12:1.* ఆయనయొక్క పరిశుద్ధమైన రక్తము వలన మరియు ఆయన యొక్క నిష్కళ్మషమైన శ్రమ మరియు మరణము అను గొప్ప విలువ పెట్టి మనము కొనబడ్డాము. దానికిబదులుగా ఆరాధనలో మనలను మనమేఆయనకు బలియాగముగా సమర్పించుకోవాలిగాని కొంత ఆస్తిని గాని మనలో ఒకభాగాన్ని కాని మాత్రమే సమర్పించకూడదు. మనం ఇక్కడ దేవుని కృపారాజ్యంలో జీవించినంత కాలం మొదలుకొని పరలోక మహిమను చేరుకొనేంతవరకు ఇది నిరంతరం జరగవలసినటు వంటిది.

హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో ఆధ్మాత్మిక యాగము అనగా మనయొక్క భౌతిక తలాంతులను కేవలం దేవుని కొరకుమాత్రమే కాకుండా మనతోటి సహోదరులకుకూడా ఇచ్చుటఅనురీతిగా నిర్వచించబడినది. *“ఉపకారమును ధర్మమును చేయ మరచిపోకుడి, అట్టి యాగములు దేవుని కిష్టమైనవి.” హెబ్రీ 13:16.* నీకంటే నీతోటి వారిని ఎక్కువగా భావించుట మరియు నీకు నీవు సహాయము చేసుకొనుటకంటే ఇతరులకు ముందుగా సహాయం చేయట అనునది నిజముగా కష్టమైనదే కాని క్రీస్తుచేసినది అదే అంతేకాకుండా మనలను కూడా అదే చేయమని ఆయన హెచ్చరించు చున్నాడు. ఇటు వంటి బలి యాగం చేయడం నిజంగా కష్టతరం దీనికికారణం మనలోని గర్వమే *“కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడు స్తుతియాగము చేయుదము అనగా ఆయననామమును ఒప్పుకొనుచు జిహ్వా ఫలము అర్పించుదము.” హెబ్రి 13:15.* ఇప్పటికిని మరిఎప్పటికిని అనగా యుగ యుగముల వరకును దేవునికి మాత్రమేమహిమ కలుగునుగాక! ఆమేన్.




రెవ. డేవిడ్ కీని
**Rev. David Koenig**